# Visit of Minister of State for External Affairs and Culture Smt. MeenakashiLekhi to Uzbekistan and Switzerland (September 23-30, 2021)

September 22, 2021

# విదేశీ వ్యవహారాలు మరియు సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి శ్రీమతి మీనాక్షి లేఖి, ఉజ్బెకిస్థాన్ మరియు స్విట్జర్లాండ్ పర్యటన (సెప్టెంబర్ 23-30, 2021)

సెప్టెంబర్ 22, 2021

1. విదేశీ వ్యవహారాలు మరియు సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి (ఎంఓఎస్) శ్రీమతి మీనాక్షి లేఖి, 2021 సెప్టెంబర్ 23-30 తేదీల్లో రిపబ్లిక్ ఆఫ్ ఉజ్బెకిస్థాన్ మరియు స్విస్ కాన్ఫెడరేషన్‌లలో అధికారిక పర్యటన జరపనున్నారు.

2. సెప్టెంబర్ 23-26 తేదీల్లో తన ఉజ్బెకిస్థాన్ పర్యటన సందర్భంగా, ఉజ్బెకిస్థాన్ విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ అబ్దులజీజ్ కామిలోవ్ అలాగే సాంస్కృతిక శాఖ మంత్రి గౌరవనీయ శ్రీ ఓజాడ్బెక్ నజర్బెకోవ్‌లతో ఎంఓఎస్ భేటీ కానున్నారు. 'భారతీయ ప్రజాస్వామ్య సాంప్రదాయాలు' అనే అంశంపై ప్రతిష్టాత్మక తాష్కెంట్ స్టేట్ లా యూనివర్సిటీలో ఆమె ఉపన్యాసం ఇవ్వనున్నారు. తాష్కెంట్‌లోని భారతీయ కమ్యూనిటీ సభ్యులతో కూడా ఆమె సంభాషించనున్నారు అలాగే తాష్కెంట్ స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓరియెంటల్ స్టడీస్ ఇంకా ఇతర సంస్థల నుండి ప్రముఖ ఇండోలాజిస్ట్‌లను కలుసుకోనున్నారు. 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్' వేడుకల్లో భాగంగా బుఖారా స్టేట్ యూనివర్సిటీ విద్యార్థులనుద్దేశించి ఎంఓఎస్ ప్రసంగించనున్నారు, అదేవిధంగా సమార్కండ్ స్టేట్ మెడికల్ ఇనిస్టిట్యూట్‌లో భారతీయ విద్యార్థులతో సంభాషించనున్నారు.

3. సెప్టెంబర్ 27-30 తేదీల్లో తన స్విట్జర్లాండ్ పర్యటన సందర్భంగా, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (విదేశాంగ మంత్రి)కు చెందిన ఫెడరల్ కౌన్సిలర్ గౌరవనీయ డా. ఇగ్నాజియో కాసిస్ అలాగే హోమ్ వ్యవహారాలు మరియు సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు చెందిన ఫెడరల్ కౌన్సిలర్ గౌరవనీయ శ్రీ అలైన్ బెర్సెట్‌లతో ఎంఓఎస్ చర్చలు జరపనున్నారు. "వర్ధమాన మార్కెట్లలో మౌలిక సదుపాయాలు – వృద్ధి ఛోదకం మరియు వాస్తవ ప్రభావం" అనే అంశంపై మొట్టమొదటి ఎన్‌జడ్‌జడ్ ఇంపాక్ట్ ఫైనాన్స్ సదస్సుద్దేశించి ఎంఓఎస్ ప్రసంగిస్తారు. అదేవిధంగా స్విస్-భారత్ చాంబర్ ఆఫ్ కామర్స్ వార్షిక సాధారణ సమావేశంలో కూడా

ఆమె ప్రసంగిస్తారు. ఇండో-స్విస్ కమ్యూనిటీతో కూడా ఎంఓఎస్ సంభాషిస్తారు అలాగే జెనీవాలోని అంతర్జాతీయ కమ్యూనిటీ సభ్యులను కలుసుకుంటారు.

4. ఉజ్బెకిస్థాన్ మరియు స్విట్జర్లాండ్‌తో భారత్ సన్నిహితమైన మరియు స్నేహపూర్వకమైన సంబంధాలను కలిగి ఉంది. ఈ రెండు దేశాలతో మన ద్వైపాక్షిక సంబంధాల జోరును నిలకడగా కొనసాగించేందుకు ఎంఓఎస్ పర్యటన దోహదం చేయనుంది.

**న్యూఢిల్లీ**
**సెప్టెంబర్ 22, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.